# మార్పుతో నేర్పు

రచన:
శ్రీ వై. వి. రాజారావు.

సార్-

'ఆ ఎవరది?' అడిగాడు రవి చదువుతున్న న్యూస్ పేపరు ప్రక్కన వుంచుతూ!

'నేనండి టెలిగ్రాం మెసెంజర్‌ని!' జవాబిచ్చాడా క్రొత్త వ్యక్తి.

'ఏం టెలిగ్రాం వచ్చిందేమిటి' అడిగాడు రవి.

'యస్ సార్!' అంటూ వో టెలిగ్రామ్ రవి చేతి కందించాడు.

రవి ఆత్రంగా టెలిగ్రాం విప్పి చదవ సాగాడు.

'బోత్ అరైవింగ్ టు డె బాంబె జనత. మీట్ స్టేషన్' 'రమేష్' అని వుంది అందులో.

టెలిగ్రాం చూచి స్టన్ అయిపోయాడు రవి. మరు క్షణంలోనె ఆలోచనలో పడిపోయాడు:—

అది అతడి ప్రాణ స్నేహితుడు రమేష్ మెడ్రాస్ నుండీ యిచ్చిన టెలిగ్రాం.

'వెధవ వీడు మెడ్రాస్ యెందుకు వెళ్ళినట్లు? పోనీ యెప్పుడు వెళ్ళాడు? ఏం పనిమీద వెళ్ళాడు? ఒక్కడే వెళ్ళాడా లేక వెంట మరెవరినైనా తీసికెళ్ళాడా? మరి టెలిగ్రాంలో 'బోత్' అని వ్రాశాడే? ఇంతకూ ఆ రెండవ వ్యక్తి, ఆడా, మగ? ఏమో? ఎలా తెలుస్తుంది?...'

ఇంతలో 'సార్' అని మెసంజర్ పిలుపు వినిపించటం వల్ల రవి మరీ ఈ లోకంలోనికి రాగలిగాడు. సైన్ చేసి వాడిని పంపేశాడు. రవి మరీ ఆలోచనలో పడిపోయాడు.

♦ ♦ ♦

ఆ వేళెందుకో, రైల్వేస్టేషన్ మరీ రద్దీగా వుంది. ఇంతలా ఎక్స్‌ప్రెస్ రానే వచ్చింది. రమేష్ కోసం రవి రైల్ కంపార్ట్‌మెంట్స్ వెదకిచూస్తూ ముందుకు వెళ్ళ సాగాడు.

---

కథ: చిత్రానువాదము, దర్శకత్వం: ఎన్. టి. రామారావు, బి. ఏ., సంభాషనలు: జూ. సముద్రాల. సంగీతం: టి. బి. రాజు. నృత్యం: వెంపటి సత్యం. ఛాయాగ్రహణం: జె. సత్యనారాయణ. త్రివిక్రమరావు గారిచే నిర్మించబడిన ఈ చిత్రంలో చి॥ హరికృష్ట, ఎన్. టి. రామారావు, లేలంగి, సి. నాగభూషనం. ముక్కామల, ప్రభాకర రెడ్డి, సత్యనారాయణ, శాంత కుమారి, దేవిక, కుమారి చంద్రకళ ప్రముఖ పాత్రలు నిర్వహించారు.

---

ఇంతలో, 'రవీ' రవికుమార్, అన్న పిలుపు వినపడది రవికి. చూస్తే అది సెకెండ్ క్లాస్ కంపార్ట్‌మెంట్ ఇంకెనరు? ఇందాకా పిలిచింది తన క్లోస్ ఫ్రెండ్ రమేష్! అంతే కాదు. అతడిప్రక్కనే ఓ అందాల అప్సరసకూడా కనిపించింది! చూస్తే వొళ్ళు ఝిల్లుమంటుంది సుమా! అంటె! రవి ఆమెను చూచి పూర్తిగా అయిసయిపోయాడు. రవి అలా స్టన్ అయిపోవటం చూచి రమేష్ ఆశ్చర్య పోయాడు. అది వాటరింగ్ స్టేషన్ అవటంవల్ల అక్కడ వో పదినిముషాలాగుతుంది యెక్స్‌ప్రెస్.

'అరె! అదేంట్రా రవీ! మమ్మల్ని చూచి అలా అయిసయి పోయావు?' అని రమేష్ రవితో అని,మరీ ప్రక్కనే వస్తున్న పోర్టర్‌తో 'ఈ సామాను తీసి క్రిందవుంచవోయ్!' అన్నాడు. తదుపరి రమేష్ క్యారేజ్ నుంచీ క్రిందికి దిగాడు. రమేష్‌ని అనుసరించింది ఆ బ్యూటిఫుల్ లేడీ !

సన్నటి జార్జెట్ సిల్కుపావడా నైలాన్ జాకెట్ లోపల ఫ్యాషనబుల్ బ్రాసరీ. దానిపైన మర్సరైజ్డ్ బూ అప్పల్ వేర్. చెవుకు రింగ్స్. కళ్ళకు గాగల్స్ వెనుక టార్‌పేడ్ హేర్ నీట్‌గా డ్రెస్ చేసి వుంది. ఎడమ చేతికి, రిస్ట్‌వాచ్ కుడిచేతిలాలో సెక్స్‌మ్యాగజైన్. కాళ్ళకు స్లిప్పర్స్, ప్రక్కనే వో వ్యానిటీ బ్యాగ్. ఇవి ఆవిడ ఆట్రాక్షన్స్.

రవి మరీ సందిగ్ధావస్థలో పడిపోయాడు.

'ఇంతకూ ఈవిడ వీడి కేమోతుంది? భార్యా?

ఛ! కాదు. ఈవిడ భార్యే అయితే, మరి మెడలో తాళి కనుపించదేం? ఇంపాజిబుల్. ఇంతకీ వీడికి ఈవిడకి వున్న సంబంధ యేమిటో బోధపడటంలేదే!'

ఇంతలో రమేష్ రవిని వుద్దేశించి 'ఇదో రవీ నీవు ఈ సామాను జాగ్రత్తగా చూస్తూ వుండు, నే వెళ్లి వో టాక్సీ తీసుకొస్తా!' అని చెప్పి వెళ్ళిపోయాడు.

ఇందాకటినుంచీ తను యెదురు చూస్తుండిన అవకాశం యిప్పుడు వచ్చింది రవికి. అదె ఆవిడతో వొంటరిగా మాట్లాడగలిగె అద్భుతమైన ఛాన్స్!

రమేష్ టాక్సీకోసం వెళ్లిపోయాడు, ఇదే రవికి మంచి ఛాన్స్ రవి సంతోషానికి అంతే లేదు.

రవి ఆవిడ నుద్దేశించి 'ఇదో చూడండి! ఇంతకూ మీ రేమిటో...' అని యింకా అంటూండగానే, ఆవిడ అందుకొని, 'వో, నాపేరా అండి...నా...పేరు...నా...పేరు మిస్ అనుపమాదేవి!' పరిచితులు, అనుపమా, అనూ! అంటూంటారు!' అంది.

'వాట్ ది బ్యూటిఫుల్ సేమ్!' రవి కాంప్లిమెంట్స్ అనుపమ అంతటితో ఆగలేదు. రవి నుద్దేశించి; మరీ యిలా అంది !

'అయినా అదేంటండీ, మీరు నన్నింతత్వరలో మరచి పోయారు! భలేవారే!'

రవికి గుండె ఆగినట్టనిపించింది, వో నిముషం. రవి తనలో తనే యిలా ఆలోచించ సాగాడు!:

'అదేంటి యివిడ నన్నింతకముందే చూచినట్టు, బాగా పరిచయం వున్నట్టు మాట్లాడుతోందే! ఇదేదో చాలా విచిత్రంగా వుందె. నిజానికి నేనీవిడ నింతకు ముందెన్నడూ చూడనే లేదే! మరి ఈవిడేమొ నన్నింతకు ముందె చూచిన మనిషిలా మాట్లాడుతోందె! ఇంతకూ ఈ విషయంలో పొరబడలేదు కదా! అదీ నిజమె! ఈ విడ నన్ను చూడందె, చూచానని యెలా అంటుంది? ఆ మాటకొస్తే నేనీమెను చూడనిదె, ఈ విడ నన్నెలా చూడగలిగింది?'

ఇంతలో అనుపమయే మరీ యిలా అంది రవితో.

'అది కాదండి. మీకు యింత మతిమరుపవుతె యెలా గండి? మీరు సరిగ్గా పోయిన ఆదివారం నన్ను చూచారు. ఈ ఆదివారం మరిచారు. బేష్! భలేగా వుంది తమాషా!' ఈసారి రవికి తల తీసేసినట్టయింది. బుర్ర బద్దలు కొట్టు కున్నా యేమాత్రం పాలుపోలేదు రవికి.

'పోనీ ఈ శ్రమంతా యెందుకు? తనకు తెలీదని చెప్పేస్తే పోతా? ఛ. చేతకాని వాడిలాగా వోడిపో యాననివో ఆడదానికి తల వొంచటమా! ఎప్పటికీ జరు గదు!...మరి యింతకూ ఆవిడ ఫలానా అని తేలటంలేదే?' అంటూ రవి సతమతం కాసాగాడు.

ఇంతలో రవికి మెరపులాంటి ఆలోచన వచ్చింది,

'చూడండి. అయితె మీరు రమేష్‌తో మొదటి పరి చయ మెప్పుడు కలిగిందంటారు?' అడిగాడు రవి అనుప మను_

'ఆ వేళేనండి!'

'పోనీ,...రమేష్!...మీకు...రమేష్...' అని రవి యింకా అంటూండగనె అనుపమ అటువైపు చూచి అదిగో వస్తున్నారండి. అంది వెంటనే టాక్సీపచ్చి వారి ముందరాగింది. సామాను పెట్టారు టాక్సీలో. తదుపరి వారు ముగ్గురూ కూర్చొన్నారు. విశాలమైన వీధుల వెంట సుందరమైన భవనాల్ని దాటేస్తూ టాక్సీ వెళ్ళసాగింది కారులో వీరి సంభాషణ సాగిపోసాగింది:

'అది సరే! ఈ వారం రోజులుగా యిక్కడ విశే షాలేమిట్రా రవీ!' అడిగాడు రమేష్.

'ఆ! పెద్ద విశేషాల కేమిటివేగానీ, నాకో పెద్దసం దేహ మొచ్చి పడ్డదిరా బ్రదర్స్!' సందేహం వెలి బుచ్చాడు రవి.

'ఆ! సందేహమా! అందులో నీకు రావటం! ఇంతకూ యేమిటా సందేహం?'

'అది చాలా పెద్దదిలేరా భాయ్! ఆ! అది సరేగానీ, అది...సరే...గానీ...యింతకూ...యిం...త...కూ...' అని రవి యింకా సంశయిస్తూ మాట్లాడుతూ, ప్రత్యేకించి అనుపమ వైపే మరీ చూస్తూ, సాహసించి యేమీ చెప్ప లేక, మధ్య మధ్యలో రమేష్ వైపు చూస్తూ, నీళ్ళు నమలసాగాడు. మరీ రవే అందుకొని 'కాదురా రమేష్ రమేష్...మ...రీ,...మ...రీ,...' అని అంటూ ఈసారి రమేష్ కళ్ళలోంకే ప్రశ్నార్ధకంగా చూడసాగాడు రవి.

ఇక యేమాత్రం ఆలస్యంచేసినా బాగుండదని రమేష్ రవి బాధ నర్ధంచేసుకొని: నీబాధ నాకర్దమయింది కానీ, యింతకూ, ఈ విడెవరైందీ చెప్పమంటావు అవునా? అంటూ అడిగాడు.

'ఎక్కాల్లి బ్రతికించేవురా బ్రదర్. సరిగ్గా అదే నాకు కావలసింది. ఆ కాస్తా చెప్పేయ్, సందేహం దానంత టిదే మాయమైపోతుంది. అంతె! ఊ కానీ, మరిచెప్ప వేం?' ఆత్రంగా అడిగాడు రవి.

'కాదురా రవీ. నీకీమధ్య మతిపోతున్నట్టుగా వుందె నిజమా?' అడిగాడు రమేష్!.

'అవునండి ఈయనగారికి యిటీవల మతి మరుపెక్కు వవుతోంది.' అంది అనుపమ మధ్యలో అడ్డొస్తూ_

'అదేంటి యిద్దరూ అలాగంటున్నారు. ఇంతకూ అసలు జరిగిందేమిటి?' అని అడిగాడు రవి.

'ఏం జరిగిందేమిటి ? జరగాల్సిందేమిటో అప్పుడే జరిగిపోయింది...' అన్నాడు రమేష్.

'అరే అదేంట్రా. తలాతోకలేకుండా అట్లా మాట్లా డుతున్నావు? నే నడిగేదేంటి? నీవు సమాధానం చెప్పే దేంటి?' అన్నాడు రవి.

'అది సరేగానీ, గత ఆదివారం మనం పార్కుకి వెళ్ళాం గుర్తుందిరా నీకు అడిగాడు రమేష్.

'చూడు మరీ అదే మాట, నే చెప్పేది నీ బుర్రకెక్కు తున్నట్టు లేదే? మొదటి నా శంశయం తీర్చి తరువాత నీ ప్రసంగం కానీయవోయ్! ఇంతకూ,...ఈవిడ...... ఈవిడ!...'

'అగు! అంత ఆత్రపడితె యెలాగా? ఆ విషయమె చెప్పబోతూంటే, ఆపమని అడ్డొస్తా వెందుకు?'

'ఏంట్రా కూస్తున్నావ్? ఆ విషయమా నీవు చెప్ప బోతూంట? ఈమె విషయం నే నడిగితె, గత ఆదివారం

మనం పార్కుకి వెళ్ళాంగదా అని మొదలెడుతున్నావే? దానికి దీనికి యేమిటీ సంబంధం?' అడిగాడు రవి, ఖచ్చితంగా.

'అదేరా భయ్యా కాస్త ఆగరా బ్రదర్, ఆ సంబంధంమేమిటో నీకే తెలుస్తుందిగా. చెప్తా ఆగు!'

'ఓహోఅదా సంగతి' అయితే కానివ్వరా బ్రదర్!

'ఆ! యిక మొదలెట్టింది. ఈయనగారు కూడా పర్మిషన్ యిచ్చారుగా అంది' అనుపమ.

'అయితే యింతకూ ఆరోజు మనం పార్కుకి వెళ్ళామంటావా లేదా?' మరీ రమేషే అడిగాడు.

'అబ్బా వెళ్ళాం లేరా? ఊ తరువాత?'

'అవునండి మీ రావేళ పార్కుకి రావటం నేనూ చూచాను,' అంది అమపమ_

'ఆఁ అదేంటి మీరు చూచారా? అబద్ధం,' శుద్ధ అబద్ధం. మీరీ విషయంలో పొరబడి వుంటారు దానికొకటె నిదర్శనం. నేను మిమ్మల్ని చూడకుండా మీరు నన్ను చూడటం యెలా సంభవిస్తుంది? అంచేత యిది ముమ్మాటికి శుద్ధ అబద్ధం,' అన్నాడు రవి, అనుపమతో_

'అయితే ఆ నిజావిజాలేమిటో మీ మిత్రులే యిపుడు నిరూపిస్తారు లెండి' అంది అనుపమ నవ్వుతూ_

'అయితే కానివ్వరా బ్రదర్' అన్నాడు రవి, రమేష్‌తో.

'ఆ వేళ పార్కులో వో చిన్న సంఘటన జరిగింది. ఆ విషయం నీకు గుర్తుందిరా రవీ?' అడిగాడు రమేష్.

'ఆ సంఘటనా?_ఏమిటా సంఘటన?'


'ఆ! అదేను! మనం యిద్దరూ తోటపూలవద్ద మాట్లాడుతూవుంటె, వో బిక్షకత్తె, 'బాబూ ధర్మం. ధర్మం బాబూ! 'అంటూ వచ్చింది గుర్తుందిరా?'

'ఆ! అవున్లె. అయితే నీ కింతకూ ఆ దర్బేశిదాని పీడ వదల్లేదన్నమాట! ఇదిగో, నీమేలుకోరి చెపుతున్నా ఆ లంబాడీదాని వలలో పడ్డావంటె, మరేం లేదురా బ్రదర్. జాగ్రత్త!' అన్నాడు రవి రమేష్‌ను బెదరిస్తూ.

ఇంతలో ప్రక్కనున్న అమ్మాయి ముఖకవళికలు పూర్తిగా మారిపోయాయి. ముఖం చిట్లించుకొంటూ రవి ప్రక్కగా వోమారు చూచింది, విసుగ్గా ఇది గమనించేడు రమేష్. రమేష్‌కి వొళ్ళు మండింది.

'అపహోయ్ చవటా! గోడలకి చెవులుంటాయ్ జాగ్రత్త కాస్త వెనకాముందూ ఆలోచించి మాట్లాడు అంటూరమేష్ రవిని మందలించాడు.

'ఏంట్రోయ్ నీవనేవి? కొంపదీసి ఆ అమ్మాయి ఈ చుట్టుప్రక్కల ప్రాంతాలలో గానీ లేదుకదా? అంటు రవి అటు యిటు, మరీ కారు బయట వోమారు కలయ చూచాడు. (సశేషం)



ఈమధ్య పాలకొల్లు నెహ్రూ ఫ్రెండ్స్ యూనియన్ జరిపిన నాటికల పోటీలలో పారితోషికాలను స్వీకరించినవారు:

Edited and Published by A. N. Raghavachar, No. 6 B. Murugesamudali Street Madras-1.
Printed by R. Bakthavachalu Bharathamatha Press No. 39, Anderson St, Madras-11